# అధ్యాయము 39

# పోతీఫరు గృహములో యోసేపు

యోసేపునకు ఎటువంటి అర్హత లేకున్నా, తన తండ్రి యొక్క ఇష్టమైన కుమారునిగా స్థానం సంపాధించుకున్నాడు; అతడు, యాకోబు, తాను ప్రేమించే భార్య, రాహేలు, అనేక సంవత్సరములు సంతానము కొరకు ఎదురుచూచిన తరువాత జన్మించాడు. యోసేపు ఎక్కడికి వెళ్లినా ఇష్టుడుగా మారెను. దాస్యములో, తన అధిపతియైన పోతీఫరు కటాక్షము పొందెను. తన యజమానుని భార్యకు ఆకర్షణియంగా కనుగొనబడి, చెరసాలకు వెళ్లినప్పుడు, చెరసాల అధిపతిచే ఖైదీలందరికీ అధికారిగా వుంచబడెను. తాను అనుభవించిన అనేక కష్టములకు బదులుగా, యోసేపు ఒక ప్రసంశానియ్యమైన మరియు గౌరవప్రదమైన దేవుని కుమారునిగా ఎదిగెను. "యెహోవా యోసేపుకు తోడైయుండెను, అతడు చేసినదంతయు యెహోవా సఫలము చేసెను" (39:2, 21).

## పోతీఫరు సంస్థానానికి పర్యవేక్షకునిగా యోసేపుకు హెచ్చింపు (39:1–6a)

**[1]యోసేపును ఐగుప్తునకు తీసుకొనివచ్చినప్పుడు ఫరో యొక్క ఉద్యోగస్థుడును, రాజసంరక్షక సేనాధిపతియునైన పోతీఫరను ఒక ఐగుప్తీయుడు, అక్కడికి అతని తీసుకొని వచ్చిన ఇష్మాయేలీయుల యొద్ద నతని కొనెను. [2]యెహోవా యోసేపునకు తోడైయుండెను గనుక అతడు వర్ధిల్లుచు తన యజమానుడగు ఆ ఐగుప్తీయుని యింట నుండెను. [3]యెహోవా అతనికి తోడైయుండెననియు, అతడు చేసినదంతయు అతని చేతిలో యెహోవా సఫలము చేసెననియు యజమానుడు చూచినప్పుడు [4]యోసేపు మీద అతనికి కటాక్షము కలిగెను గనుక అతని యొద్ద పరిచర్య చేయువాడాయెను. మరియు అతడు తన యింటిమీద విచారణకర్తగా అతని నియమించి తనకు కలిగినదంతయు అతనిచేతి కప్పగించెను. [5]అతడు తన యింటిమీదను తనకు కలిగినదంతటిమీదను అతని విచారణకర్తగా నియమించినకాలము మొదలుకొని యెహోవా యోసేపు నిమిత్తము**

**ఆ ఐగుప్తీయుని యింటిని ఆశీర్వదించెను. యెహోవా ఆశీర్వాదము ఇంటిలో నేమి పొలములో నేమి అతనికి కలిగిన సమస్తముమీదను ఉండెను. 6a అతడు తనకు కలిగినదంతయు యోసేపు చేతికప్పగించి, తాను ఆహారము తినుట తప్ప తనకేమి ఉన్నదో ఏమి లేదో విచారించినవాడు కాడు.**

**వచనము 1.** ఈ అధ్యాయము, 37:36 ప్రకారము, **యోసేపు** తన సహోదరులచే **ఐగుప్తునకు** బానిసగా అమ్మివేయబడ్డ సంఘటనలను పునరుద్ఘాటించడంతో ప్రారంభం అవుతుంది. అతడు అక్కడ **పోతీఫరు** అనబడే వ్యక్తిచే కొనబడ్డాడు. "పోతీఫరు" అనే పేరుకు "సూర్యదేవునిచే ఇవ్వబడినవాడు" అని అర్థం మరియు ఇది సంక్షిప్తంగా "పోతీఫేరా"[1] నుండి తీయబడింది. ఈ పేరుతో ఉన్న వేరొక మనుష్యుడు యోసేపునకు మామ అయ్యాడు (41:45, 50; 46:20).

పోతీఫరు మొదట, **ఫరో యొక్క ఐగుప్తు అధికారులలో** ప్రముఖునిగా వివరింపబడ్డాడు. "అధికారి" (סָרִיס, *saris*) అనే పదం "కోర్టు అధికారి" అనే అర్థాన్ని సూచిస్తుంది; ఇది Akkadian శీర్షిక అర్థమైన "రాజు అధికారులలో ఒకరు" అనే మాట నుండి వెలువడింది. తరువాతి కాలములోనే ఈ పదం రాజ సేవలో "నపుంసకులను" సూచిస్తుంది.[2] ఇక్కడ ఇది ఫరో యొక్క సేనాధిపతియైన, ఒక పెండ్లి అయిన ఐగుప్తీయుని వర్ణిస్తుంది.

తర్వాత, పోతీఫరు **సంరక్షక సేనాధిపతిగా** సూచించబడెను (40:3, 4; 41:10, 12) చూడుము "సేనాధిపతి" (שַׂר, *śar*) అనే పదమును "పాలకుడు," లేదా "నాయకుడు"గా తర్జుమా చేయవచ్చు. పోతీఫరు ఫరో యొక్క సంరక్షకులకు నాయకుడు. ఈ పదము טַבָּח (*tabbach*) అను మాట యొక్క బహువచన రూపమును అనువదిస్తుంది, మరియు ఇది తలారిగా సేవించిన కాపలాదారుడుని సంబోధిస్తుంది.[3] పోతీఫరు, రాజు యొక్క రక్షణ మరియు నేరస్తులకు మరియు ప్రజా వ్యతిరేకులను శిక్షను స్పష్టముగా పర్యవేక్షించేవాడు (2 రాజులు 25:8–21; యిర్మీయా 39:9–14 చూడుము).

ఈ నమ్మకమైన అధిపతి కనానులో సహోదరుల నుండి ఈ యవ్వనుని కొనిన **ఇష్మాయేలీయులు** లేక మిద్యనీయుల నుండి **యోసేపును** కొనెను (37:25, 27, 28, 36). ఇష్మాయేలీయులు అతనిని ఇగుప్తు రాజధానికి తీసుకొని వచ్చెను.

**వచనము 2.** యోసేపు యొక్క సహోదరులు అతనిని తృణీకరించినా, దేవుడు అతని కొరకు ఒక ప్రణాళిక కలిగియుండెను. **యెహోవా యోసేపునకు తోడైయుండెను** అను మాట (39:3, 21, 23[4] చూడుము) సఫలీకృతమవుటను, అభివృద్ధి, లేక విజయాన్ని సూచిస్తుంది. ఆ మాట యొక్క ఖచ్చితమైన శబ్దార్థమును ఈ సందర్భము గుర్తిస్తుంది; కాని ఇక్కడ, దేవుని అశీర్వాదములు యోసేపు కలిగియుండడం స్పష్టముగా తెలుస్తుంది, **అందువలన అతడు ఒక విజయవంతునిగా ఆయెను.** దేవుని సహాయమువలన అతడు **ఐగుప్తీయుడైన తన**

**యజమాని ఇంటిలో ఉంచబడెను.**

**వచనము 3.** యోసేపు అవిశ్వాసనీయమైన, వ్యతిరేకించే స్వభావం కలిగిన ఇతర బానిసలవలె కాకుండా ఇతడు వేరని, పోతీఫరు వ్యక్తిగతంగా తెలుసుకొనెను. దీనికి విరుద్ధంగా, **యెహోవా తనతో ఉండుట తన యజమాని చూచెను** మరియు ఈ యవ్వన బానిస చేయు సమస్తము శ్రద్ధతో మరియు జాగ్రత్తతో **జరుగునట్లు** చేసెను. దేవుని సహాయముతో యోసేపునకు ఇవ్వబడిన ప్రతి పని, విజయవంతముగా, **అతని చేతులలో** వర్ధిల్లుచుండెను.

పోతీఫరు, ఐగుప్తు దేవతలను ఆరాధించెను; కాని, తన బానిస "యెహోవా"ను (Yahweh) ఆరాధించువాడని, యోసేపు నుండి తేటగా తెలుసుకొనెను. పోతీఫరు ఈ యవ్వన హెబ్రీయుడు[5] తనకప్పగించిన పనులన్నిటినీ సక్రమముగా చేసినంతవరకు తాను ఏ దేవుని ఆరాధన చేయుచున్నాడని ఆలోచించక, యోసేపు ఆరాధించు దేవుని గూర్చి బహుశా విశాల హృదయము కలిగియుండవచ్చు.

**వచనము 4.** అందు వలన, **యోసేపు అతని దృష్టిలో కటాక్షము పొందెను** మరియు పోతీఫరు అతనిని తన **వ్యక్తిగత సహాయకునిగా** (నియమించెను) చేసుకొనెను. చాలా కాలము పాటు తన యజమాని తనను తన **గృహ పర్యవేక్షకునిగా** మరియు తనకు **కలిగిన సమస్తము మీదను అధికారిగా నియమించి**, ఉన్నత స్థాయి కలిగిన అధికారమిచ్చెను. ఇది ఒక యవనస్తునికి ఆకర్షణకరమైన నియామకం.

**వచనములు 5, 6a. అతడు** [పోతీఫరు] **తన యింటి మీదను తనకు కలిగిన దంతటి మీదను అతని** [యోసేపు] **విచారణకర్తగా నియమించిన కాలము మొదలుకొని యెహోవా యోసేపు నిమిత్తము ఆ ఐగుప్తీయుని ఇంటిని ఆశీర్వదించెను.** ఎలా ఐతే ప్రభువు యాకోబు పరిచర్య ద్వారా లాబానును ఆశీర్వదించెనో (30:27, 30) అలాగే ఇప్పుడు యోసేపు పని ద్వారా పోతీఫరును గొప్పగా ఆశీర్వదించుచుండెను. రచయిత యోసేపు ఏమిచేసాడో, ఎలా సాధించాడో పేర్కొనలేదు కాని అతడు ఇతర బానిసలతో స్థిరమైన మానవవిధానాలను కలిగి వ్యవహరించాడని ఊహించవచ్చు. అతడు వారిని గౌరవ మర్యాదలతో చూసిన యెడల, వారికి అప్పగించిన పనిని శ్రద్ధగా మరియు మంచి ఉత్పాదకముగా చేయుటలో, సానుకూల స్పందన కలిగి ఉన్నారని ఊహించడం కష్టం కాదు. ఈ పరిగణన అంతటిని, **యెహోవా ఆశీర్వాదము తనకు కలిగిన అంతటి మీదను, ఇంటిలోనూ, పొలములోను యుండెను** అనే ప్రకటనతో కలపవచ్చు. "ఆశీర్వాదము" అనే భావన సాధారణముగా ఆదికాండములో భౌతిక సంపదను మరియు శ్రేయస్సును చేరుస్తుంది (24:35; 26:12, 13; 30:30), ఇందువలన పోతీఫరు సంపద గొప్పగా పెరిగి ఉండవచ్చని మనము తలంచవచ్చు. ఇది యోసేపు వలన ఫరో మీద మరియు ఐగుప్తు అంతటి మీద భవిష్యత్తులో రాబోయే ఆశీర్వాదమును గూర్చి ముందుగా చెప్పుచున్నది (41:49; 47:13–26). దేవుని

యొక్క గొప్ప ఆశీర్వాదము వలన పోతీఫరు అతనికి **కలిగినదంతయు** ఫలించెను. దీనికి కారణం అతడు **యోసేపునకు** తనకు కలిగినదంతటిని **అప్పగించి, తాను ఆహారము తినుట తప్ప తనకి ఏమివున్నదో, ఏమిలేదో అని విచారించెడివాడు కాదు.** అదికూడా పోతీఫరు ఆహారము "ఐగుప్తు ఆచారాలను అనుసరించి క్రమముగా తయారు చెయ్యబడవలెను (ఇది ఒక విదేశీయుడు తెలుసుకొనకూడదు లేక చట్ట పరముగా చెయ్యకూడదు)."[6]

## పోతీఫరు భార్య యోసేపును ప్రలోభపెట్టే ప్రయత్నం (39:6b–18)

**6bయోసేపు రూపవంతుడును, సుందరుడునై యుండెను. 7అటుతరువాత అతని యజమానుని భార్య యోసేపు మీద కన్ను వేసి–తనతో శయనించుమని చెప్పెను. 8అయితే అతడు ఒప్పక–నా యజమానుడు తనకు కలిగినదంతయు నా చేతికప్పగించెను గదా, నా వశమున తన యింటిలో ఏమి ఉన్నదో అతడెరుగడు; ఈ యింటిలో నాకంటే పై వాడునేవడునులేడు. 9నీవు అతని భార్యవైనందున నిన్ను తప్ప మరి దేనిని నా కప్పగింపక యుండలేదు. కాబట్టి నేనెట్లు ఇంత ఘోరమైన దుష్కార్యము చేసి దేవునికి విరోధముగా పాపము కట్టుకొందునని తన యజమానుని భార్యతో అనెను. 10దిన దినము ఆమె యోసేపుతో మాటలాడుచుండెను గాని అతడు ఆమెతో శయనించుటకైనను, ఆమెతో నుండుటకైనను ఆమె మాట విన్నవాడుకాడు. 11అట్లుండగా ఒకనాడు అతడు తన పనిమీద యింటిలోపలికి వెళ్లినప్పుడు ఇంటి మనుష్యులలో ఎవరును అక్కడ లేరు. 12అప్పుడామె అతని వస్త్రము పట్టుకొని తనతో శయనింపుమని చెప్పగా అతడు తన వస్త్రమును ఆమె చేతిలో విడిచిపెట్టి తప్పించుకొని బయటకి పారిపోయెను. 13అతడు తన వస్త్రమును ఆమె చేతిలో విడిచి తప్పించుకొని పోవుట ఆమె చూచినప్పుడు 14తన యింటి మనుష్యులను పిలిచి–చూడుడి, అతడు మనలను ఎగతాళి చేయుటకు ఒక హెబ్రీయుని మన యొద్దకు తెచ్చియున్నాడు. నాతో శయనింపవలెనని వీడు నాయొద్దకురాగా నేను పెద్దకేక వేసితిని. 15నేను బిగ్గరగా కేకవేయుట వాడు విని నా దగ్గర తన వస్త్రమును విడిచిపెట్టి తప్పించుకొని బయటికి పారిపోయెనని వారితో చెప్పి 16అతని యజమానుడు ఇంటికి వచ్చువరకు అతని వస్త్రము తనదగ్గర ఉంచుకొనెను. 17అప్పుడామె తన భర్తతో ఈ మాటల చొప్పున చెప్పెను–నీవు మనయొద్దకు తెచ్చిన ఆ హెబ్రీ దాసుడు నన్ను ఎగతాళి చేయుటకు నా యొద్దకు వచ్చెను. 18నేను బిగ్గరగా కేక వేసినప్పుడు వాడు తన వస్త్రము నా దగ్గర విడిచిపెట్టి తప్పించుకొని బయటికి పారిపోయెననెను.**

**వచనములు 6b, 7.** ఇప్పటివరకు, **యోసేపు** బానిస అయినప్పటికీ ఐగుప్తులో అంతయు సక్రమముగా నడచినది. అతడు తన యజమాని క్రింద ఉన్నత స్థాయిని మరియు అధికారమును పొందెను. ఎప్పుడైతే పోతీఫరు **భార్య**

తనను ఆశించినదో, అతని పరిస్థితి నాటకీయముగా మారిపోయినది. అతడు **రూపవంతుడు మరియు సుందరుడై యుండెను** కనుక, తన యజమానుని భార్య **యోసేపు మీద కన్ను వేసి తనతో శయనించుమని** చెప్పెను. ఆమె ఈ ప్రతిపాదన చేసే విధానముబట్టి, ఒక బానిసపై ఇలాంటి భావన కలిగియుండడం మొదటిసారి కాదని తెలుస్తుంది. చాలా మంది బహుశా ఆమెతో శయనించడానికి ఎలాంటి వాదనలు లేకుండా సంతోషముతో ఒప్పుకొని ఉండవచ్చు. కాని విదేశీయుడైన యోసేపు మరియొకని భార్యతో, అలాంటి సంబంధమును ఆహ్వానించడని ఆమె తెలుసుకొని ఉండవచ్చును. అతడు, ఆమె శోధనకు లొంగకుండా మరియు నైతిక సమగ్రత కలిగియున్న వ్యక్తి.

**వచనము 8.** యోసేపు ఆమె ప్రతిపాదనను **తిరస్కరించెను**, మరియొక వ్యక్తి హేతుబద్ధంగా ఆమెకు లభించాలనుకోవాలనే కారణం వలన అతడు తిరస్కరించాడనిపిస్తుంది. మొదట, యోసేపు పర్యవేక్షణలో తనకివ్వబడిన స్వతంత్రము గూర్చి పేర్కొన్నాడు: **తన యజమాని, ఇంటిలో దేనిని గూర్చి విచారించేవాడు కాదుకాని** తనకు **కలిగినదంతటి** మీద అతడిని **అధికారిగా చేసెను.**

**వచనము 9.** రెండవది, అతడు తనకు త్వరితముగా వచ్చిన హెచ్చింపును సూచించెను: ఈ **ఇంటిలో నాకంటే పైవాడు** ఎవడును లేడు. ఇలాంటి నమ్మకము మరియు బాధ్యత మరియొకనినైతే పాడుచేసి పోతీఫరు భార్యను పొందాలని కూడా ఆలోచన కలుగచేయును. ఎందుకంటె, అతని యజమాని ఆమెను తప్ప మరిదేనిని అతనికి **అప్పగింపక యుండలేదు.** ఇలాంటి అనైతిక చర్యకు వ్యతిరేకముగా యోసేపు వాదన రెట్టింపుగావుంది: ఇది **ఘోరమైన దుష్కార్యము** ఎందుకంటే అది తన యజమానుని నమ్మకమును ఉల్లంఘించడం మరియు అది **దేవునికి వ్యతిరేకముగా పాపము చెయ్యడం.**[7] యోసేపు ఈ ఐగుప్తురాలితో మాట్లాడినప్పుడు ఒక విదేశీయునికి ఏమి అర్థం కాకపోయినా అతడు ఏకైక నిబంధన నామము "యెహోవా" (Yahweh) అని వాడుటకు బదులుగా "దేవుడు" అనే సాధారణ పేరును వాడెను. ఈ పరిస్థితులలో కూడా, ఆమె ప్రశంసిస్తూ, శోదిస్తూ చేసిన అభ్యర్థనను తిరస్కరించడానికి యోసేపు యొక్క నైతిక మరియు ఆత్మీయ సూత్రాల ఆధారాల కారణముగా తప్పని స్పష్టంగా తెలుస్తుంది. పురాతన ఐగుప్తుకు చెందిన అనైతిక విదేశీయుల ప్రపంచములో, అనుమానం లేకుండా ఆమె ఎన్నడు ఇలాంటి మనస్తత్వం కలిగిన బానిసను ఎదుర్కొనలేదు.

**వచనము 10.** పోతీఫరు భార్య యోసేపు ప్రతిఘటించే వరకు **దినదినము** అతనితో మాట్లాడుచు ప్రయత్నించెను (దెలీలా, సమ్సోనును విడువక ప్రయత్నించుట న్యాయాధి. 14:17; 16:16, 17 చూడుము). **అతడు ఆమెతో శయనించుటకుగాని, ఆమెతో నుండుటకైనను ఆమె మాట వినకపోవుట** అతని స్వభావములోని శక్తిని స్పష్టంచేస్తుంది. ఒక మామూలు సంభాషణలో కూడా, ఎవ్వరు తనమీద చెడు ముద్ర వెయ్యడం కానీ, ఎవరైనా ఇంటికి వచినప్పుడు వారిద్దరూ కలిసియుండుట కాని, అలాంటి ప్రయత్నము కూడా జరగడం అతనికి

ఇష్టంలేదు. యోసేపు జ్ఞానము కలిగి వారిద్దరికీ మధ్య, ఒక రక్షణ గోడ ఏర్పాటు చేసి "ఆమెతోనుండుట"ను తిరస్కరించెను.

**వచనములు 11, 12.** సమస్య ఏమిటంటే అతడు ఆమెను పూర్తిగా నివారించాలేకపోయెను. ఒక సందర్భములో **అతడు తన పనిమీద యింటి లోపలికి వెళ్లినప్పుడు**, యింటి మనుష్యులలో ఒక్కరు అక్కడ లేరు. ఈ పరిస్థితిని ఆమె ప్రయోజనమ్మగా మార్చుకొనెను. ఈ సారి ఆమె కేవలము సంబంధం కలిగియుండమనే కాదు కాని, దూకుడుగా, **అతని వస్త్రమును పట్టుకొని** తనతో **"శయనించుమని"** పట్టుబట్టెను. ఆమె అతని వస్త్రమును లాగినప్పుడు, అతనిని బహుశా నిద్రపడకమీదకు లేదా మంచము మీదకు లాగడానికి ప్రయత్నించి ఉండవచ్చు. ఏది ఏమైనా, యోసేపు ఆమె నుండి తప్పించుకొని పారిపోయెను. అలా చేయుట ద్వారా, **తన వస్త్రమును ఆమె చేతిలో విడిచిపెట్టి, ఆమె నుండి తప్పించుకొని పారిపోయెను.** "వస్త్రము"నకు హెబ్రీ పదం (בֶּגֶד, *beged*) వివిధ రకముల దుస్తులుగా వాడవచ్చు. కొన్ని సంస్కరణలు అది అతని బాహ్యవస్త్రమును లేక "కోటుగా" సూచిస్తున్నాయి (NEB; NIV; NLT). ఒక వేల అతను కోటును ధరిస్తే అది పోతీఫరు భార్యకు తీసివేయుటకు సులువుగా ఉండియుండవచ్చు.

**వచనము 13.** ఈమె కథలో యోసేపు చాలా త్వరగా ఇంటిలోనుండి బయటకు రావడముతో పాటు, బయటకు వచ్చునప్పుడు అతని దుస్తులు లాగుకొని జరిగిన విషయాన్ని ఇతర బానిసలకు చెప్పియుంటే ఆ స్త్రీ యొక్క కథ చెల్లేది కాదు. ఏదిఏమైన తప్పించుకోవడం తప్ప ఏది ఆలోచించుకొనే సమయం తీసుకొనక, అతడు **అతని వస్త్రమును ఆమె చేతిలో విడిచిపెట్టి బయటికి పారిపోయెను**. యోసేపుకు ఒకే ఒక్క విషయం మనసులో ఉంది-ఆ పరిస్తితిలోనుండి బయటకురావడం. ఈ సమయములో చాలా త్వరితముగా ప్రతిస్పందించాలని అతడు నమ్మెను.

**వచనములు 14, 15.** అప్పుడు ఆమె జరిగిన సంఘటనలకు సాక్ష్యముగా యోసేపు వస్త్రమును ఉపయోగించవచ్చు.[8] ఈ అవకాశాన్ని ఆమె స్వాధీనం చేసుకొని, యోసేపుపై తన **యింటి మనుష్యులందరి ముందు** ఆరోపణలు చేసెను. ఈ నింద మొదట ఆమె భర్తయైన పోతీఫరు పాదముల యొద్ద వుంచి, ఆమె ఇట్లనెను, **చూడుడి, ఇతడు మనలను ఎగతాళి చేయుటకు ఒక హెబ్రీయుని మన యొద్దకు తెచ్చియున్నాడు.** "ఎగతాళి" అనే వ్యక్తీకరణ హెబ్రీ భాషలో (צָחַק, *tsachaq*) "అవివేకి, బుద్ధిలేనివాడు" (NJB); KJVలో "వేళాకోళం, వెక్కిరించు" మరియు NRSVలో "అవమానించుట" అని అర్థము (21:9; 26:8 వ్యాఖ్యలు చూడుము). పోతీఫరు భార్య, ఒక తెగించిన స్త్రీ బలాత్కారమునకు ప్రయత్నించుట వలన శిక్ష వేయుమని తన భర్తకు అప్పగించి, తనను తాను నిర్దోషిగా ఉంచుకొనవలెనని కోరుచున్నది. ఇంటివారందరిలో ("మనం") ఆమె యోసేపును, "హెబ్రీయుడిగా" సూచించి యూదుల వ్యతిరేకతను కూడా ఉపయోగించి, ఇంటి

బానిసలందరినీ అతనికి వ్యతిరేకముగా మార్చవలెనని ప్రయత్నం చేసెను.

యోసేపునకు వ్యతిరేకముగా ఆమె ఆరోపణ ఇది: "అతడు లోనికి వచ్చి నాతో శయనింపవలెనని [బలాత్కారము] చేసెను." ఆమె తాను ప్రతిఘటించి, బిగ్గరగా కేకలువేయుట వలన, [ఆమె] దగ్గర తన వస్త్రమును విడిచిపెట్టి తప్పించుకొని బయటికి పారిపోయెనని పేర్కొంది. "బిగ్గరగా కేకలువేయడం" అనేది ఆమె అతని క్రియలను అడ్డగిస్తూ అతడు పట్టుబడాలని చేసింది. ఇది ఆమె ఏ తప్పు చేయలేదు అనడానికి ఉపయోగపడింది.[9]

**వచనము 16.** ఈ వాక్యము, పోతీఫరు ఇంటికి తిరిగిరావడానికి ముందు ఎంత సమయం గతించినదో తెలియపరచలేదుకాని, తన భార్య ఈ కథను చాలా నాటకీయంగా, సాక్ష్యాధారాలతో కలిపి ఉంచింది. తన లక్ష్యాన్ని సాధించడానికి, తన **యజమానుడు** [ఆమె భర్త] **ఇంటికి వచ్చువరకు అతని వస్త్రము తన దగ్గర ఉంచుకొనెను.**

**వచనములు 17, 18.** అప్పుడు ఆమె తన ఇంటివారందరికి చెప్పిన కథను మరలా చెప్పెను (39:14, 15). ఒక **హెబ్రీ బానిసను** ఇంటిలోనికి తీసుకువచ్చి, అధికారమివ్వడం వలన, తనను బలాత్కరించెనని చెప్పెను. అందుకు అతడు బాధ్యత తీసుకొనవలెనని ఆమె తన భర్తను నిందించెను. ఆ తర్వాత ఆమె, యోసేపు ఇంటివారందరి ముందు ఆమెను **ఎగతాళి చేసెనని** (బలాత్కారము చేయుటకు ప్రయత్నించెను) నిందించెను. ఏదేమైనా, ఆమె ఈ సంఘటనను, అతని బలాత్కారమును ఆపుటకు అనునట్లు తనవైపుకు తిప్పుకొనెను మరియు ఆమె **బిగ్గరగా కేక వేసినప్పుడు, వాడు తన వస్త్రమును [ఆమె] దగ్గర విడిచిపెట్టి పారిపోయెను.**

## తప్పుడు అభియోగములపై యోసేపునకు ఖైదు (39:19–23)

**[19]కాబట్టి అతని యజమానుడు-ఇట్లు నీ దాసుడు నన్ను చేసెనని తన భార్య తనతో చెప్పిన మాటలు విన్నప్పుడు కోపముతో మండిపడి [20]అతనిని పట్టుకొని రాజు ఖైదీలు బంధిపబడు చెరసాలలో వేయించెను. అతడక్కడ చెరసాలలో ఉండెను. [21]అయితే యెహోవా యోసేపునకు తోడైయుండి, అతనియందు కనికరపడి అతనిమీద ఆ చెరసాలయొక్క అధిపతికి కటాక్షము కలుగునట్లుచేసెను. [22]చెరసాల అధిపతి ఆ చేరసాలలోనున్న ఖైదీలనందరిని యోసేపుచేతి కప్పగించెను. వారక్కడ ఏమి చేసిరో అదంతయు అతడే చేయించువాడు. [23]యెహోవా అతనికి తోడైయుండెను గనుక ఆ చెరసాల అధిపతి అతని చేతికి అప్పగింపబడిన దేనిగూర్చియు విచారణచేయక యుండెను. అతడు చేయునది యావత్తు యెహోవా సఫలమగునట్లు చేసెను .**

**వచనములు 19, 20.** పోతీఫరు **భార్య** ఇచ్చిన వివరణ, ఆమె ఆశించిన

ఫలితమునిచ్చెను. ఎప్పుడైతే పోతీఫరు, **ఇట్లు, నీ దాసుడు నన్ను చేసెనని** ఆమె చెప్పడం **విన్నాడో**, యోసేపుపై అతడు **కోపముతో మండిపడెను.** అతడు, **రాజు ఖైదీలు బంధిపబడు చెరసాలలో** యోసేపును వేయించెను. అందువలన అతడు **ఖైదు** లేక "చెరసాలలో" యుండెను (NIV; NRSV). హెబ్రీలో ఈ స్థలాన్ని"గుండ్రముగా వున్న భవనము" (בֵּית הַסֹּהַר, *beyth hassohar*), కాని ఖచ్చితమైన అర్థము మారవచ్చు. NEB ఏమి సూచిస్తుదంటే ఈ చెరసాల ఒక "గుండ్రని భవనము". ఇంకొక సాధ్యమైన వివరణ "ఒక పెద్ద, గుండ్రని గుంట" కలిగిన "నేలమాళిగ" నుండి వెలువడింది (40:15 వ్యాఖ్యలు చూడుము).

ఈ భాగము సంక్షిప్తముగా అయోమయంగా వుంటుంది, ఎందుకంటే అనేక ప్రశ్నలకు జవాబులు లేవు. మొదటిగా, ఈ ప్రకరణము యోసేపు తన మీద ఉంచబడిన తప్పుడు అభియోగములపై తిరగాబడలేదు అని చెప్పుచున్నది. అలా చేయకుండా వుండడం సాధ్యమేనా? రెండవది, ఆమె తనపై చేసిన అభియోగములపై యోసేపు తిరగబడితే, చెరసాలకు పంపబడినప్పుడు, తన యజమానుని ఎందుకు ఒప్పింపలేదు? మూడవది, యోసేపు తన భార్యపై బలాత్కారము చేసెనని పోతీఫరు ఒప్పింపబడితే అతనిని చంపుటకు ఎందుకు ఆదేశించలేదు? ఎందుకంటె అది, పురాతన తూర్పు సమీపములో ఇటువంటి తప్పులకు సాధారణ శిక్ష కాబట్టా?

ఈ వివరణ, ఈ ప్రశ్నలకు ఖచ్చితమైన జవాబులను ఇవ్వలేదు; కాని తనకు చెప్పబడిన కథకు ఇంకా ఏదో జరిగియుండునని పోతీఫరు అనుమానించియుండవచ్చు. వారిద్దరి మధ్య అసలు ఏమి జరిగినదో చెప్పుటలో తన భార్య తనను మోసము చేసెనని అతడు నమ్మడానికి కారణము ఉందా? ఆమెకు, సుందరుడైన హెబ్రీ బానిసతో చరిత్రవున్నట్లు, ఇతరులతో కూడా కలిగియుందా? పోతీఫరు ఖచ్చితముగా గందరగోళాన్ని అనుభవించాడు. అతడు తన భార్యను నమ్మినట్లు అయితే, ఆ యవ్వన బానిసను అతడు చంపేవాడు. పోతీఫరు యోసేపును నమ్మి అతనిని అన్ని ఆరోపణలనుండి విడిపించినట్లు అయితే, అతని వివాహము నిలిచి వుండేది కాదు. పోతీఫరు మధ్యమార్గమును ఎన్నుకున్నాడు. యోసేపు మీద ఆరోపణలు ఖచ్చితముగా లేకపోవడము, తన భార్య కార్యకలాపాలపై అనుమానం వుండడం వలన, అతడు ఆ హెబ్రీయుడిని చంపడానికన్నా ఖైదు విధించెను.

**వచనము 21.** ఈ అధ్యాయము యొక్క రెండవ ప్రధాన భాగము, మొదటి భాగము వలెనే ప్రారంభించబడుతుంది: **యెహోవా యోసేపునకు తోడైయుండెను** (39:2 చూడుము). ఈ ప్రకటన, దేవుని నడిపింపు యోసేపు జీవితంలో కార్యసాధకమగుటను గుర్తిస్తుంది. యెహోవా అతనిని సంరక్షించి, పోషించెను. బాధ కలిగించే పరిస్థితులనుండి, యోసేపును తప్పించలేదుకాని, వాటి మధ్యలో అతనిని రక్షించెను. ఈ వాక్యము, యెహోవా యోసేపు మీద **కనికరపడెనని** (חֶסֶד, *chesed*) కూడా చెప్తుంది. ఈ ఆశీర్వాదము, NRSVలో "ధృఢమైన ప్రేమ"గా,

KJVలో "దయ"గా వర్ణించబడుతుంది. ఇలాంటి భావన, యోసేపు నిరంతరం ఎదుర్కొంటున్న పరిస్థితులకు విరుద్ధంగా కనబడుతుంది. ఒక బానిసగా మరియు బాధ్యత అప్పగింపబడిన వ్యక్తిగా, తన యజమానునిచే అన్యాయంగా చెరసాలకు పంపబడ్డాడు. అయితే, యెహోవా **అతనియందు కనికరపడి** [חֵן, *chen*] **అతని మీద ఆ చెరసాల యొక్క ఆధిపతికి కటాక్షము** కలుగునట్లు చేసెను. దేవుడు దీనిని ఎలా జరిగించాడో మనకు చెప్పబడలేదుకాని, యోసేపు ఒక బాధ్యతగల ఖైదీగా, తన చెరసాల అధిపతికి విధేయత చూపించి, మనకు అనుమానం లేకుండా వివరించాడు.

**వచనము 22.** మరియొకసారి, శ్రద్ధ మరియు విశ్వసనీయత అనే మంచి లక్షణాలు యోసేపును అతనున్న స్థితి నుండి, ఒక ఉన్నత స్థానానికి తీసుకురావడం చాలా స్పష్టంగా ఉంది. **చెరసాల అధిపతి ఆ చెరసాలలోనున్న ఖైదీలందరినీ యోసేపు చేతికప్పగించెను. వారక్కడ ఏమిచేసిరో**, ఖైదీల పనంతయు, **యోసేపు** యొక్క పర్యవేక్షణలో జరిగేది. సాధారణముగా, ఇది ఆ అధికారి యొక్క భారమైన సమయం వెచ్చించే బాధ్యత నుండి విడుదలనిచ్చెను.

**వచనము 23.** విశ్వాసము ద్వారా, యోసేపు జీవితములో దేవుడు తెరవెనుక జరిగించిన పనులను మనము చూడవచ్చు. అతడు మరియు తనతో వున్నవారు ఆశీర్వదింపబడెను, ఎందుకంటే, **యెహోవా** యోసేపునకు **తోడైయుండెను** (39:2, 3, 21). **ఏ పని మీద** దృష్టి సారించినా, **యెహోవా** దానిని **సఫలము** చేసి, **సఫలమగునట్లు** చేసెను.

## అన్వయము

### పోరాటము మధ్యలో విశ్వాసము (అధ్యాయము 39)

హెబ్రీ పత్రిక రచయిత, "విశ్వాసమనునది నిరీక్షింపబడువాటి యొక్క నిజస్వరూపమును, అదృశ్యమైనవి యున్నవనుటకు రుజువునైయున్నది. దానినిబట్టియే పెద్దలు సాక్ష్యముపొందిరి" (హెబ్రీ. 11:1, 2) అని చెప్పెను. విశ్వాసము ద్వారా, యోసేపు దేవుని యొక్క ఆమోదము పొందెను.

*నిరాశకు బదులుగా విశ్వాసము.* ఐగుప్తు బంధకములో తన భవిష్యతు సందేహములో ఉన్ననూ నిరాశకు బదులుగా యోసేపు విశ్వాసమును ఎంచుకొనెను. చాలా ధనికుడైన, శక్తివంతమైన ,అనేకమంది పనివారున్న కాపరికి ఇష్టమైన కుమారినిగా, యోసేపు చాలా నెమ్మదియైన జీవితమును గడిపెను. అతనికి చాలా పరిమితమైన బాధ్యతలు ఉండి, ఒక గొప్ప భవిష్యత్తు తన ముందువున్నట్లు కనబడుచున్నది. అయితే అతని సహోదరులు, అతని దయపొందిన స్థితిని (ప్రత్యేక దుస్తులు) లేక భారీ కలలను సహించలేకపోయిరి. అతనిని ఎంత మాత్రము భరించలేక బానిసత్వములోనికి అమ్మివేసిరి. ఆ బిడారు

వర్తకులు యోసేపును ఐగుప్తునకు తీసుకెళ్లి ఒక బానిసగా అమ్మివేసారు. తప్పించుకోలేని విధి, తన సహోదరులు తనకు చేసిన ద్రోహము చాలా అధికముగా వున్నది. తన ప్రపంచం తన ముందే సన్నగిల్లి, తన జీవితముపై తనకే నిరాశ వచ్చేలా స్పందించవచ్చు. ఒక పదిహేడు సంవత్సరముల వ్యక్తికి, తన ఆశలన్నీ ఛిన్నాభిన్నము అయిపోయినట్లు ఉండవచ్చు. ఐగుప్తులో, ఒక బానిసకు హక్కు గాని, అధికారంగాని లేవు. అతను, తన అధికారిని నిందించి, వాడుకొని, లేదా అతనికి విధేయత చూపించకపోతే చంపే ఒక వస్తువుగా పరిగణింపబడుతున్నాడు.

ఆ సమయంలో, యోసేపుకు కేవలం రెండు అవకాశాలున్నాయి: విశ్వాసము లేక నిరాశ. ప్రేమామయుడైన దేవుడు తన జీవితములో ఒక ప్రణాళిక కలిగి మరియు తన ప్రార్థనకు జవాబిస్తాడని విశ్వాసం లేకపోతే, బాధలను అనుభవిస్తూ ఒక బానిసగా జీవించడంలో అర్థం ఉందా? నిరీక్షణ లేకపోతే, ప్రజలు జీవించడానికి ఉద్దేశమును, కారణమును కోల్పోతారు. ఒక బైబిలు రచయిత ఇలా చెప్పారు, "విశ్వాసమనునది నిరీక్షింపబడువాటియొక్క నిజ స్వరూపమును, అద్రుశ్యమైనవి యున్నవనుటకు రుజువునైయున్నది" (హెబ్రీ. 11:1). ఇంకొక మాటలో, విశ్వాసము ఒక వ్యక్తిని, అదృశ్యమైనవి మరియు "ఇంకా జరగని" వాటిలో నివసించడానికి అనుమతిస్తుంది. అదృశ్యమైన అవకాశాలు దేవుని ప్రజలకు విశ్వాసము ద్వారా నిరూపింపబడతాయి. ఒక మంచి భవిష్యత్తును పొందడానికి లేమిని, అవసరతను అనుభవించడానికి అనుమతిస్తారు. ప్రజలు వారి జీవితములో ఘోరమైన మరియు నిరాశకలిగించే పరిస్థితులలో వారిని సజీవులుగా ఉంచడానికి విశ్వాసము మరియు నిరీక్షణ అనునవి చాలా అవసరమైన గుణములు.

చెరసాల నుండి విడిపింపబడిన వారి కథలలో, వారి చెరసాల అధికారులు ఎంత అమానుషంగా ప్రవర్తించినా విశ్వాసమే వారిని సజీవులుగా ఉంచడము, తరచుగా వుండే నేపథ్యము. క్రీ.శ. మొదటి మూడు శతాబ్దాల కాలములో రోమా చక్రవర్తుల ఆదేశాలవలన, మొదటి క్రైస్తవులు హింసను, మరణమును అనుభవించినా విశ్వాసము వారిని భరించేవారిగా చేసినది. చాలామంది అమరులు, దేవునికి పాటలు పాడుచు మరణించారు. ఇది వారిని హింసించిన వారికి దిగ్భ్రాంతిని కలుగచేసింది. ఈ క్రైస్తవులు నిరాశాచెందలేదుకాని, మరణము నుండి తిరిగి లేచిన రక్షకుడు మరియు ప్రభువైన, యేసుక్రీస్తులో ఒక మహిమగల పునరుత్థానము వున్నదని నిరీక్షణ కలిగియుండెను (2 తిమోతి 2:3, 8-10; 4:6-8; 1 యోహాను 3:1-3).

యోసేపుకు, ఎవరైతే విశ్వాసము విజయముగా భావించి అమర క్రైస్తవులుగా మరణిస్తారో, అలాంటి విశ్వాసము ఇంకా లేకపోయినా, అతడు విశ్వాసమును ఎన్నుకున్నాడు; మరియు దేవుని పట్ల తనకున్న నమ్మకము చాలా బలముగా మారి హెబ్రీయుల రచయితతో తన పేరు పాత నిబంధన వీరులలో చేర్చబడినది (హెబ్రీ. 11:22).

*దేవుని హస్తమును చూచుటకు విశ్వాసము.* యోసేపు ఐగుప్తునకు చేరిన వెంటనే, పోతీఫరు ఇతర బానిసలనుండి అతడు వేరుగా ఉండటము గుర్తించాడు. కోపముతో, బాధతో, మరియు అపనమ్మకముతో ఉండటానికి బదులుగా అతడు తనకప్పగించిన పనులను శ్రద్ధగా మరియు తన యజమానుని సంతోషపెట్టునట్లు చేసేవాడు. యోసేపు సానుకూల ధోరణి, యెహోవాయందు తనకున్న విశ్వాసమునకు ఫలితము. ఒక నిజమైన, శక్తివంతమైన దేవుడు తనను కనిపెట్టుచున్నాడని, తన మీద తాను జాలిపడకుండా, తన శక్తినంతా తన యజమానునికి ఉపయోగపడేలా ఒక అవగాహన కలిగియున్నాడు.

తన చిన్ననాటినుండే విశ్వాసపు విత్తనములు యోసేపునకు నాటబడియుండెను. తాను నిరాశచెందినప్పుడు యాకోబు ప్రార్థనలకు దేవుడు ఎలా సమాధానమిచ్చేవాడో మరియు తాను యెక్కడకు ప్రయాణము చేసినా తనతో ఉన్నాడన్న సాక్ష్యము అతడు వినియుండవచ్చు (35:3). బేతేలులో, అతని తండ్రి ఆగి, మరియొక బలిపీఠం కట్టి, దానికి "ఏల్ బేతేలు" అని పేరుపెట్టెను ("దేవుని గృహము"). ఎందుకనగా, చీకటి రాత్రిలో, నిస్సహాయునిగా, ఒంటరిగా వున్నప్పుడు దేవుడతనికి ప్రత్యక్షమాయెను (35:7).

యోసేపు, దోతాను నుండి ఐగుప్తునకు వెళ్లు మార్గమున, బిడారు వ్యాపారులచే సంకెళ్లు వేయబడి, బలవంతముగా వారిననుసరించుచున్నప్పుడు, యాకోబునకు ఇష్టుడైన కుమారునిగా తన గత జీవితమును మరియు ఎటువంటి నిరీక్షణలేని తన జీవితమును గూర్చి ఆలోచించుటకు, తగినంత సమయము దొరికెను. దేవుడు తన తండ్రియైన యాకోబును గొప్ప నిరాశలో ఆశీర్వదించడం, మరియు తన తాతయైన ఇస్సాకును, ముత్తాతయైన అబ్రాహామును ఆశీర్వదించడం తను స్మరణకు తెచ్చుకోవడం స్పష్టంగా తెలుస్తుంది. ఈ పూర్వీకులలో ప్రతి ఒక్కరు దేవుడు తమతో ఉన్నాడన్న వాగ్దానము గూర్చి సాక్ష్యమిచ్చెను; మరియు యెహోవా ఆ వాగ్దానములకు, ఆశీర్వదముకు మరియు సమస్త హాని నుండి విడిపించుటకు నమ్మకస్తుడైయుండెను. ఐగుప్తునకు చేసిన దూరప్రయాణములో, నిజముగా ఒక ఆశీర్వాదము మారువేషములో ఉండెను, అది యోసేపుకు, తాను ఎన్నుకోబడిన దేవుని ప్రజలలో ఒకడని మరియు లోకానికి ఒక ఆశీర్వాదమని గుర్తుచేసుకొనే సమయమిచ్చెను. దేవుని ప్రణాళికలో తాను ఎలా సరిపడుననునది అర్థముకాకపోయినా, యోసేపు, ఐగుప్తులో దేవుడు తన కొరకు ఒక ప్రణాళిక కలిగియుండవచ్చునని అతడు విశ్వసించడం ప్రారంభించాడు. తన జీవితములో నిరాశ కాని, జీవితాంతము బానిసగా జీవించాలనే ఆలోచన కాని తాను రానివ్వలేదు. "నిరీక్షణకు ఆధారము లేనప్పుడు అతడు నిరీక్షణ కలిగి నమ్మెను" (రోమా. 4:18 చూడుము). తాను ఒక కష్టపడే, ఆధారపడతగిన బానిసగా మారితే, తన జీవితమునకు ఇంకా ఒక ప్రయోజనము మరియు భవిష్యత్తు ఉండగలదని నమ్మెను.

ఐగుప్తులో, యోసేపు ఒక విశ్వాసము కలిగిన వ్యక్తిగా, మంచి పనులు

చేసేవాడిగా మరియు బాధ్యత కలిగిన వ్యక్తిగా అభివృద్ధి చెందెను. ఈ వాక్యము "యెహోవా అతనికి తోడై ఉండెననియు, అతడు చేసినదంతయు అతని చేతిలో యెహోవా సఫలము చేసెననియు అతని యజమాని చూచెనని" చెప్పుచున్నది (39:3). ఒక బానిస తన యజమానుని ఎదుట అన్ని విషయములలో ఆశీర్వదింపబడుచున్నాడనే సాక్ష్యానికి, యెహోవాయే బాధ్యుడని పోతీఫరు తెలుసుకున్నాడు. ఐగుప్తీయులకు అనేక దేవతలు వున్ననూ, ఒక హెబ్రీయుల దేవుని గూర్చి వినడం పోతీఫరుకు ఇదే మొదటిసారి. యోసేపుకు ఆయన మీద వున్న నమ్మకం వలన, తన జీవితముపై అలాగే తన నడవడికపై మంచి ప్రభావము చూపడం పోతీఫరును ఆకట్టుకుంది.

గ్రంథములలో ఎక్కడా పోతీఫరు, యెహోవాకు నమ్మకమైన విశ్వాసిగా మారినట్లు సూచించబడలేదు. యోసేపుకు దేవునియందు వున్న విశ్వాసము తన జీవితమును ఒక నమ్మకమైన పనివానిగా మార్చివేసెనని పోతీఫరు గుర్తించాడు. వాక్యము "యోసేపు నిమిత్తము, యెహోవా ఆ ఐగుప్తీయుని ఇంటిని ఆశీర్వదించెను" (39:5) అని చెప్తుంది. దేవుడు అబ్రాహామునకు చేసిన మొదటి వాగ్దానము ఐగుప్తులో నెరవేరడం ప్రారంభమైనది (12:2, 3). రోజులు గడచినకొలది "తన ఇంటినేమి, పొలమునేమి" తనకున్నదంతయు పోతీఫరు యోసేపు చేతికప్పగించెను . ఈ నిర్ణయము, పోతీఫరు ఐగుప్తు స్నేహితులకు అయోమయాన్ని, అలాగే ఇతర బానిసలకు ఈర్ష్యను కలిగించియుండవచ్చు. అయితే, ఇది పోతీఫరుకు తన అన్ని బాధ్యతల నుండి విముక్తి కలిగించెను. తను ఆహారమును మాత్రమే అతడు పట్టించుకొనెను (39:5, 6a).

*శోధన జయించుటకు విశ్వాసము మరియు దేవుని వాగ్దానమును అందిపుచ్చుకోవడం.* యోసేపు యొక్క విశ్వాసము, బలమైన శోధనలు, అసత్య ఆరోపణలు, మరియు అన్యాయమైన శిక్షను జయించటానికి సహకరించెను. యోసేపు పోతీఫరు ఇంటిలో పర్యవేక్షకునిగా వున్నప్పుడు, అంతకంటే మంచి భవిష్యత్తుకు అవకాశము వుంటుందని అతడు అనుకొనలేదు. అప్పుడు అకస్మాత్తుగా, ఊహించని విధముగా ఒక గొప్ప శోధనను ఎదుర్కొనెను: తన యజమానుని భార్య యొక్క కామం. రచయిత "యోసేపు సుందరుడును, రూపవంతుడై యుండెను" అని చెప్పుచున్నాడు (39:6b). ఎందుకంటే, తన తల్లియైన రాహేలు గూర్చి కూడా ఈ విధముగానే చెప్పబడినది. ఈ భౌతిక లక్షణాలలో చాలావరకు తన తల్లి యొద్దనుండి వారసత్వంగా పొందియుండవచ్చు (29:17). ఒక ఆకర్షణీయమైన యవనస్తునిగా తన యజమానుని దృష్టిలో పడెను. ఆమె "అతని మీద కన్నువేసి" ఆశ్చర్యకరముగా "తనతో శయనించుమని"(39:7) కోరెను. ఆమె ఇలా ఆలోచించివుండవచ్చు, "అతడు నాకు నా భర్తకు పనిచేసే ఒక హెబ్రీ బానిస, నా భర్త ఇంటిలో లేనప్పుడు నేనే తన అధికారిని కాబట్టి నా ఆదేశాలను అతడు పాటించవలసిన బాధ్యత ఉంది అతనికుంది." ఈ సారాంశములో ఆమె యోసేపును ఒక వ్యక్తిగా కాకుండా శారీరక

వాంఛ తీర్చుకొనే ఒక వస్తువుగా భావించింది.

యోసేపు ఆమె కోరిన అక్రమసంబంధమును బట్టి భయపడెను, ఎందుకనగా అది అనైతికము మరియు అలాంటి పనులు వారిద్దరికీ కుడా తీవ్రమైన పరిణామాలు కలుగచేయునని అతనికి తెలుసు. వందల సంవత్సరముల తర్వాత, సొలొమోను యవ్వన పురుషులను ఇలాంటి స్త్రీల విషయంలో హెచ్చరించెను (సామెతలు 6:20-35; 7:1-27); ఏదిఏమైనప్పటికీ, యోసేపునకు వ్యభిచారము పాపమని ఆ రోజులలోనే తెలిసెను. యాకోబు తనను మరియు తన సహోదరులను ఈ విషయంలో హెచ్చరించియుండవచ్చు లేక ధర్మశాస్త్ర విధులను తన హృదయములో ఉంచుకొనుట వలన ఇలాంటి అనైతిక ఆహ్వానము నుండి వెనుకకు వెళ్లిపోయెను (రోమా. 2:14, 15). తన నైతిక విలువలను ఏది నిర్మించినా, అలాంటి సంబంధము తప్పని అతడు తెలుసుకున్నాడు. యోసేపు ఆమె కోర్కెను తిరస్కరించడానికి రెండు కారణాలు ఇచ్చెను. మొదట, అతడు ఆమెతో తన యజమానుని నమ్మకమునకు ద్రోహము చేసినట్లు ఉండునని, ఎందుకంటే అతనికి కలిగినదంతయు నాకు అప్పగించెనని చెప్పెను. అతను అతి ముఖ్యముగా, "నీవు అతని భార్యవైనందున నిన్ను తప్ప మరిదేనిని నాకప్పగింపకయుండలేదు" అని చెప్పెను (39:9a). రెండవది, తన జీవితములో దేవుని సన్నిధిని గ్రహించి, "నేనెట్లు ఇంత ఘోరమైన దుష్కార్యమును చేసి దేవునికి విరోధముగా పాపము కట్టుకొందుననెను?" (39:9b). యోసేపు దేవుని ఎదుట తన విలువలను విడిచిపెట్టడానికి సిద్ధంగా లేడని, అలాగే తన భర్తతో తనకున్న సంబంధ సమగ్రతను, తన వాంఛ తీర్చడానికి వదలకూడదని, ఖచ్చితముగా చూపించెను.

యోసేపులాంటి కొంతమంది పురుషులు కూడా ఆమె తీవ్రమైన వికృత కోరికలకు లోనైవుండవచ్చు. ఆమె దినదినము విడువక యోసేపును లోపరచుకోవడానికి పోరాడుతూ అతడు "తనతో వుండాలని" లేక "శయనించాలాని" ప్రయత్నించెను (39:10). అతడు క్రమముగా నియంత్రణ కోల్పోయి తన శరీర వాంఛ తీర్చునని ఆమె ఆశపడెను.

అంతేగాక, బానిసలకు వారి సొంత నిర్ణయాలు తీసుకొనే హక్కులేదు; వారు సంశయించకుండా, ఎంత ప్రమాదకరమైన ఆదేశాలు తన యజమాని ఇచ్చినా విధేయత చూపాలి. అయినా, బానిస అధికారులు యొక్క భార్యలు మగ బానిసలతో సంబంధాలు కలిగియుండకూడదు మరియు అలా చేయడం వలన తీవ్రమైన శిక్ష ఉండును. అయినప్పటికీ, కొంతమంది ఈ ప్రమాదాన్ని తేటగా అంగీకరించేవారు. పోతీఫరు భార్యతో శయనించడానికి ఆమెచే ఆహ్వానింపబడిన వారిలో యోసేపు మొదటి వాడు కాకపోవచ్చుకాని, ఆమెను తిరస్కరించిన వారిలో యోసేపు మొదటి వ్యక్తి.

ఇంటి పనివారందరూ వెలుపల ఉన్నా సమయాన్ని ఆసరాగా తీసుకొని, తన కోరిక తీర్చడానికి పోతీఫరు భార్య, యోసేపునకు మరియొక అవకాశం ఇచ్చినది.

ఎప్పుడైతే, యోసేపు తన రోజువారి పనులను ప్రారంభించటానికి ఇంటిలోనికి వచ్చాడో, ఆమె అతని వస్త్రమును పట్టుకొని, "తనతో శయనించుమని" చెప్పెను. ఏదేమైనా, అతడు వెంటనే తన వస్త్రమును ఆమె చేతిలో విడిచిపెట్టి తప్పించుకొని బయటికి పారిపోయెను (39:12). యోసేపు తిరస్కారము ఆమె అహాన్ని దెబ్బతీసింది, మరియు అతనిపట్ల ఆమెకున్న వాంఛ కోపముగాను పగగాను మారింది; ఆమె చిత్తాన్ని అవమానపరచి, ఆమెను నిరుత్సాహపరచినందుకు గాను అతడు శిక్షింపబడాలని కోరుకొంది.

చివరి తిరస్కారమునకు ప్రతిఫలముగా, యోసేపు యొక్క నాశనమునకు ఆమె ప్రణాళిక వేసెను, అసాధారణమైన విలువలు కలిగియున్న యోసేపుపై ప్రతీకారము తీర్చే క్రియ కార్యరూపందాల్చింది. మగ పనివారందరినీ తన చుట్టూ పిలిచి, తన అబద్ధాన్ని ప్రవేశపెట్టింది. ఆమె యోసేపు నాతో శయనించాలని ప్రయత్నించెనని, నేను బిగ్గరగా కేక వేయుట వాడు విని, నా దగ్గర తన వస్త్రాన్ని విడిచిపెట్టి పారిపోయెననెను (39:14, 15).

పోతీఫరు ఇంటికి వచ్చిన తర్వాత, ఆ కథను ఆమె మరియొకసారి చెప్పెను. దాని ఫలితంగా, యోసేపు అన్యాయముగా చెరసాలలో వేయబడ్డాడు. ఏదేమైనా, "యెహోవా యోసేపునకు తోడైయుండి అతని యెడల కనికరపడెను" (39:21). ఈసారి, దేవుని కటాక్షము చెరసాల అధిపతిచే చూపింపబడెను. పోతీఫరు ముందు చేసినట్లుగా, చెరసాల అధికారి యోసేపును అధికార స్థానములో ఉంచెను. అతడు, "ఖైదీలనందరిని యోసేపు చేతికప్పగించెను" (39:22). చెరసాలలో నమ్మకమైన పనివాడు ఉండుట వలన కలిగే ప్రయోజనాన్ని అతడు కనుగొన్నాడు. యెహోవా అతనికి తోడైయుండెను గనుక ఆ చెరసాల అధిపతి యోసేపు చేతికి అప్పగింపబడిన "దేనిని గూర్చియు విచారణచేయక" ఉండెను. ఎందువలననగా, "యెహోవా అతనికి తోడైయుండి" అతడు చేయునదంతయు సఫలపరచును (39:23).

ఇది ఆదికాండము 12లో యెహోవా, తన ప్రజలను ఆశీర్వదించి రక్షించి విడిపిస్తానని వాగ్దానము చేసిన నేపథ్యమునకు కొనసాగింపు. మొదటిగా, ఇది అబ్రాహాము జీవితములో నెరవేర్చబడెను. మెసొపొతమియకు చెందిన నలుగురు రాజులపై విజయము మరియు లోతును, సొదొమ ప్రజలను రక్షించుట వరుసగా జరగడము వలన (14:13-16), అబ్రాహాము బయపడెను. ఈ సమాచారము తన భయమునకు కారణం తెలియపర్చలేదుకాని, మనము ఇలా చదివియున్నాము. "యెహోవా అబ్రామునకు దర్శనమందు వచ్చి, 'అబ్రామా, భయపడకుము; నేను నీకు కేడెము; నీ బహుమానము అత్యధికమగునని'" చెప్పెను (15:1). దేవుడు ఆ మూలపురుషునికి సమస్త హాని మరియు కష్టాల మధ్యలో భరోసా ఇచ్చుచున్నాడు. అతనిని రక్షించి, దీవించి, అతనికి ఒక శాశ్వతమైన తోడుగానుండెను. ఇదే రకమైన వాగ్దానము ఇస్సాకు (26:3) మరియు యాకోబు (28:13-15) జీవితాలలో నెరవేరెను; మరియు ప్రాముఖ్యముగా ఐగుప్తులో

యోసేపు యొక్క కష్టములన్నిటిలో పునరుద్ఘాటించడం చూస్తున్నాము. కొంతకాలమైన తర్వాత, మోషే, దేవుడు ఇశ్రాయేలీయులకు తోడైయుండి, నలువది సంవత్సరములు అరణ్యములో తిరుగుతూ వారనుభవించిన కష్టాలన్నిటిలో, ప్రజల అవసరాలను తీర్చెనని చెప్పుచున్నాడు (ద్వితీ. 2:7). అప్పుడు, మోషే మరణించిన తర్వాత, కానాను దేశము స్వతంత్రించుకోవడానికి యెహోషువాను బలపరచడానికి తనను తాను యెహోవా కనపరచుకొని ఇట్లనెను, "నేను నీకు తోడైయుండెదను, నిన్ను విడువను నిన్ను ఎడబాయను" (యెహోషువా 1:5).

ఇలాంటి నేపథ్యమే, యేసు క్రీస్తు ద్వారా అత్యధికముగా ప్రదర్శింపబడెను. ఆయన పుట్టుకలో, యేసు "ఇమ్మానుయేలు"గా ప్రకటింపబడ్డాడు, అనగా "దేవుడు మనకు తోడు" అని అర్థము (మత్తయి 1:23). తన వ్యక్తిగత పరిచర్యలో, దేవుని శక్తిని మరియు సన్నిధిని తన శిష్యుల మధ్యలో ప్రదర్శించెను. ఆయన రోగులను స్వస్థపరిచి, అణగద్రొక్కబడినవారిని ఆశీర్వదించి, మరియు దయ్యములను వెళ్లగొట్టెను (మత్తయి 12:28; మార్కు 2:1-12; లూకా 4:14-21); వారికి కుడా అలాగే చేయుటకు అధికారమిచ్చెను (మత్తయి 10:1-8). యోసేపు మరియు ఇతర విశ్వాస వీరులు, తమ విశ్వాస సాక్ష్యమునకు శోధన, హింస, ఖైదు, మరియు నిందారోపణలు ఎలా భరించారో అదే విధముగా తన శిష్యులు కుడా అనుభవించాలని యేసుకు తెలుసు. వారు కష్టాలను ఎదుర్కోవలసివుంటుందని ఆయన హెచ్చరించెను (మత్తయి 23:29-36; హెబ్రీ. 11:35-40 చూడుము); అయినా, తన నామము బట్టి వచ్చిన కష్టాలన్నిటిలో, వారికి వారి విశ్వాసము గూర్చి సాక్ష్యము చెప్పడానికి అవకాశము ఉంటుందని యేసు వారితో చెప్పెను. వారి చీకటి సమయాలలో వారితోకుడా ఉంటానని వాగ్దానము చేసెను (లూకా 21:12-15).

ఈ తర్వాతి ప్రకటన పునరుత్థానము తర్వాత యేసు తన శిష్యులతో చేసిన గొప్ప వాగ్దానములలో ఒకటి మార్గమును సిద్ధపరచెను. వారితో ఉంటానని హామీ ఇవ్వడమే కాకుండా, అంత్య దినముల వరకు కూడా తన ప్రతిజ్ఞను పొడిగించెను (మత్తయి 28:18-20). హెబ్రీయులకు వ్రాసిన పత్రికలో రచయిత, యేసు యొక్క వాగ్దానము ఈ రోజుకు మనకొరకు యుండెనని చెప్పుచున్నాడు: "నిన్ను ఏమాత్రమును విడువను, నిన్ను ఎన్నడును ఎడబాయను" (హెబ్రీ. 13:5). ఎవరైతే ఆయనకు విశ్వాసముతో, మారుమనస్సుతో, మరియు బాప్తిస్మముతో స్పందిస్తారో వారి హృదయాలలోకి మరియు జీవితములోనికి దేవుని యొక్క సన్నిధి వస్తుంది. ఇలాంటి విశ్వాస విధేయత పాపములనుండి ఉపశనము మాత్రమే కాకుండా పరిశుద్ధాత్మను పొందుకొనుటకు ఫలితము చూపును (అపొ. 2:38; యోహాను 7:37-39; 14:16-18, 23; రోమా. 8:9-11).

దేవుడు పాత నిబంధన కాలములో యోసేపుకు అతని కుటుంబమునకు ఎలా తోడైయున్నాడో తెలుసుకోవడం ఆశీర్వాదమే కాని యేసే, "మనకు తోడైయుండెను" (మత్తయి 1:23) అని తెలుసుకోవడం మరింత ఆశీర్వాదము.

పరిశుద్ధాత్మ ద్వారా ఆయన మన మధ్యలో నివాసము చేయుచుండెను. "మీ యందున్న క్రీస్తు, మహిమయై యున్నాడు" అని పౌలు గుర్తించినట్లు, ఇప్పుడైన దేవుని మహిమయొక్క ఐశ్వర్యమును మనము అనుభవించుట ఆరంభించవచ్చు (కొలస్సి. 1:27).

---

సూచనలు

[1]Gary Pratico, "Potiphar," in *The International Standard Bible Encyclopedia*, rev. ed., ed. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1986), 3:913. [2]R. D. Patterson, "סָרִיס," in *TWOT*, 2:634–35. [3]Francis Brown, S. R. Driver, and Charles A. Briggs, *A Hebrew and English Lexicon of the Old Testament* (Oxford: Clarendon Press, 1962), 371. [4]21:20; 26:28; యెహోషువ 6:27; న్యాయాధి. 1:22; 1 సమూ. 3:19; 18:12లో ఇలాంటి వ్యక్తీకరణములే కనబడతాయి. [5]అబ్రాహాము మరియు అతని సంతతివారు "హెబ్రీయులు" అని పిలువబడిరి, మరియు ఇది "ఏబెరు" అను పదము నుండి వెలువడింది (చూడండి 10:21; 14:13; 39:14, 17; 40:15; 41:12; 43:32). [6]John T. Willis, *Genesis*, The Living Word Commentary (Austin, Tex.: Sweet Publishing Co., 1979), 400. [7]వ్యభిచారము చేయుట మానవ లైంగిక వ్యక్తీకరణలకు ఎల్లలు వేసిన సృష్టికర్త దేవునికి విరోధంగా చేయబడే ప్రాథమిక మరియు అత్యంత హేయమైన పాపము (కీర్తనలు 51:4). [8]మరొక సారి, మోసము చేయుటకు యోసేపు యొక్క వస్త్రములు ఉపయోగించబడెను (చూడండి 37:31–33). [9]తరువాత, ధర్మశాస్త్రములో, ప్రధానము చేయబడిన కన్యకపై బలాత్కార ఆలోచనతో ఒక వ్యక్తి బలవంతము చేసినప్పుడు, ఆమె బిగ్గరగా కేకలువేసినయెడల, ఆమె వ్యభిచారిణిగా శిక్షించబడేది కాదు (ద్వితీ. 22:23–27).